
బ్లడీ బోర్డర్
MVS
PUBLICATIONS
మధుబాబు

# బ్లడీ బోర్డర్

*షాడో స్పై థ్రిల్లర్.*

## -మధుబాబు

© మధుబాబు

ఈ పుస్తకాన్ని డిజిటల్ పబ్లిష్ చేసిన వారు :

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

# బ్లడీ బోర్డర్

*(షాడో స్పై థ్రిల్లర్)*

పగలంతా నిర్జీవంగా , నిర్మానుష్యంగా కనిపించిన మైజీ పట్టణం చీకటి పడేసరికి...విపరీతమైన సందడితో నిండిపోయింది.

దుకాణాలు, హోటళ్లు, బార్లు...వచ్చేపోయే కస్టమర్స్‌తో కిక్కిరిసి వున్నాయి.

ఒక పక్కగా నిలబడి మెయిన్ రోడ్ మీది జనసందోహాన్ని పరికిస్తున్నాడు హవల్దార్ అభిరామ్ సింగ్.

అక్కడికి పాతికమైళ్ల దూరంలో వున్న రాంచీ కంటోన్మెంట్ నుంచి వచ్చాడతను. నెల రోజులు రాత్రి పగలు అనే బేధం తెలీనట్లు బోర్డర్ ఏరియాలో డ్యూటీ చేశాడు. అతి కష్టం మీద గ్రాంట్

అయింది ఒక రోజు లీవు. ఆ ఒక్కరోజును.. మళ్లీ నెలరోజులకు సరిపోయే విధంగా ఎంజాయ్ చేయాలి.

అభిరాం సింగ్ కాళ్లు మెయిన్ రోడ్డుకి దూరంగావున్న ఒక చెట్ల తోపువైపు కదిలాయి వాటంతటఅవే.

" సార్! అక్కడ ఏముంది సార్... అంతా పాత సరుకు. నాతో రండి. నెంబర్ వన్ లాంటి పిట్టల్ని చూపిస్తాను" అభిరాం వెనుకనుంచి వినవచ్చిందొక బొంగురు గొంతు.

గిరుక్కున వెనుతిరిగాడు. గారపళ్లు బయటపెట్టి వెకిలిగా చూస్తున్న ఒక పొట్టిమనిషికనిపించాడు.

" ఎంతలో వుంటాయి? " జేబులో వున్న డబ్బును తడుముకుంటూ అప్రయత్నంగా అడిగాడు అభిరామ్.

" మీకు అందుబాటులో వుండేవే సార్... పది నుంచి పాతిక దాకా, ముప్పై నుంచి తొంభైదాకా, మీ ఓపిక." వికృతంగా నవ్వుతూ అన్నాడతను.

రెండు నిముషాలు తటపటాయించాడు అభిరామ్. ఎందుకో అతనికి అటు పోవడానికి మనస్కరించలేదు.

" రండి సార్... కత్తులు సార్...పిడిబాకులు" అభిరాం చెయ్యిపట్టుకొని ఒక సందువైపు లాగాడు ఆ వ్యక్తి.

వద్దు వద్దు అనుకుంటూనే అతని ఫాలో అయ్యాడు హవల్దార్ అభిరామ్ సింగ్.

* * * * * * * * * * * * * * * * * * * * * * * * * * * * *

పమిటను కిందికి వదిలి జాకెట్ బటన్స్ ఊడదీయడం ప్రారంభించింది ఆ యువతి.

అభిరామ్ శరీరంలో రక్తం శరవేగంతో ప్రవహిస్తోంది. ఇష్టం వచ్చినట్టుగా వేడెక్కిపోయింది వళ్ళంతా.

" నీ పేరేంటి? " ఆమె భుజం మీద చెయ్యి వేస్తూ అడిగాడూ.

" పేరుతో పనేముంది? నీకు యిష్టమైన పేరు పెట్టి పిలుచుకో" అంటూ వెనక్కి జరిగిందామె.

ముందుకు జరిగి ఆమెను గట్టిగా వాటేసుకున్నాడు అభిరాంమ్. మంచం మీద పడేశాడు అమాంతంగా ఎత్తి.

చటుక్కున పక్కకు దొర్లిందామె.

" అవునూ సరిహద్దుల్లో కాపలావుండే సైనికుడివేనా నువ్వు? " అడిగింది అదోలా చూస్తూ.

అభిరామ్ నొసలు ముడిపడింది.

" నీ వాటం చూస్తుంటే ఆడదాని ముఖం చూసి చాలా కాలం అయినట్లు కనిపిస్తోంది. అందుకు అడిగాను." వివరించిందామె.

" తెలివైనదానివే!" అంటూ ఆమె చేతిని పట్టుకొని దగ్గరికి లాగాడు అభిరాం. ఎడమచేతితో జాకెట్‌ని లాగేశాడు.

" ఈ మధ్య మిజో గెరిల్లాలు సరిహద్దులు దాటటానికి ప్రయత్నిస్తున్నారంట గదా? " అతని చేతులకు అనుగుణంగా మెలికలు తిరుగుతూ అడిగిందామె.

తల వూపాడు అభిరామ్...తమకంతో ఆమె బుగ్గల్ని తడి చేస్తున్నాడు.

" దట్టమైన ఆ పొదల్లో... సరిహద్దులు దాటేవాళ్లని మీరు ఎలా కనిపెట్టగలరు? చెట్లు పుట్టలు చాటు చేసుకొని బోర్డర్ దాటితే మీరు ఏం చేయగలరు? "

శరీరం మీద వున్న వలువలన్నింటినీ తొలగించటానికి ప్రయత్నిస్తున్న అభిరామ్ కి హెల్ప్ చేస్తూ అడిగిందామె యధాలాపంగా.

అప్పటికే అభిరామ్ మెదడు ఆలోచించే పొజిషన్ని దాటిపోయింది. ఎటు తిప్పితే అటు తిరుగుతూ.. చేతికి నిండుగా అమరుతున్న ఆ యువతి అవయవాలు, అందాలు అతన్ని పిచ్చివాణ్ని చేశాయి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=113**